RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శుక్రవారం, మే 22, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 38 | పేజీలు: 8 | వెల : రూ.1

## జూన్ 2 నుంచి మద్యం ధరల పెంపు

2లో



# రుణా రికవరిలో RBI మార్గదర్శకాలు



ముంబై, మే 21 : రుణాల రికరీకి సంబంధించి బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే ఆర్థిక సంస్థలకు అడ్డుకట్ట వేసేందుకు కొత్త ప్రతిపాదనలతో ముందుకు వచ్చింది. ఈ మేరకు కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటీటీఎస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్ పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది.ఈ ప్రతిపాదనలపై మే 31వ తేదీ వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను ఆర్బీఐ సేకరించనుంది. ఆ తర్వాత అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఆర్బీఐ ప్రతిపాదనల్లో కీలక అంశాలు ఉన్నాయి.వ్యక్తిగత, కారు, హోమ్ లోన్లకు సంబంధించి రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్ ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపివేయడం వంటివి బ్యాంకులు చేయకూడదని ప్రతిపాదనల్లో పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్లను కొనుగోలు చేయడానికి సదరు ఆర్థిక సంస్థ లోన్ ఇచ్చి ఉంటే అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని స్పష్టం చేసింది. అది కూడా లోన్ బకాయిపడి 90 రోజులు గడువు దాటి ఉండాలి. కస్టమర్లకు నోటీసులు ఇచ్చినా స్పందించకుంటే అప్పుడు చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది.ఫోన్ బ్లాక్ చేసినప్పటికీ ఇంటర్నెట్, ఇన్‌కమింగ్ కాల్స్, అత్యవసర సేవలు, ప్రభుత్వ ఎమర్జెన్సీ అలర్టులు నిలిపివేయవద్దని పేర్కొంది. ఒకవేళ కస్టమర్ తన బకాయిని చెల్లిస్తే గంటలోనే ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలి. ఆలస్యమైతే గంటకు రూ.250 చొప్పున బ్యాంకే తిరిగి రుణగ్రహీతకు

మిగతా 2లో



# కార్మికులకు వేతనాలు పెంపు

**అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజన**

**మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు,**

**గ్రామీణ ప్రాంతాల వారీగా వేతన సవరణ**

హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే) : తెలంగాణ కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కార్మికుల కనీస వేతనాలను పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ వేతనాల పెంపు కోసం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తీసుకున్న నిర్ణయాలను సీఎం స్వయంగా వివరించారు. ఇక వేతనాల పెంపుతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు కలుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. మూడు కేటగిరీలుగా కార్మికులను విభజించి.. వేతనలు పెంచినట్లు తెలిపారు.రాష్ట్రంలోని కార్మికులకు రేవంత్ రెడ్డి సర్కార్ వరాల జల్లు కురిపించింది. వారికి అందే కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ వేతనాల పెంపు జూన్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈ నిర్ణయంతో తెలంగాణలోని 1.11 కోట్ల మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. కార్మికుల కనీస వేతనాల

మిగతా 2లో



**రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు..**

## రాస్తారోకో జరగని రహదారి లేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే) : పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసారు. క్యాబినెట్ మీటింగ్ లోనైనా కళ్ళు తెరవండి. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్ప కూలుతున్నా కనికరించరా అని ప్రశ్నించారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా. సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాసారు. రెండు నెలలైనా మొద్దునిద్ర వీడని ముఖ్యమంత్రిపై ధ్వజం ఎత్తారు. కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణమృదంగమేంటి? రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని అన్నారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అయన లేఖలో పేర్కొన్నారు.



# దేశానికి దిశ, దశ చూపించిన గొప్ప నాయకుడు

## రాజీవ్ గాంధీకి సీఎం రేవంత్ నివాళులు

**హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే) :** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ఉన్న ఆ మహానేత విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. 21వ శతాబ్దంలో దేశాన్ని కంప్యూటర్ యుగం వైపు నడిపించి ఒక దశ, దిశ చూపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. సాంకేతిక యుగం వైపు దేశ యువతను సన్నద్ధం చేసిన నాయకుడని కొనియాడారు. మహాత్మగాంధీ, ఇందిరాగాంధీ లాంటి మహానాయకుల స్ఫూర్తితో పనిచేస్తూ రాజీవ్ గాంధీ గారు దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని అన్నారు. టెలికాం, కంప్యూటర్ లాంటి ఆధునిక సాంకేతిక విప్లవం తేవడమే కాకుండా పరిపాలనలో మహిళలను భాగస్వామ్యం చేసినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని భావించి స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. లోక్సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మరోసారి బిల్లును ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి ని కోరారు. తెలంగాణతో ఇందిరాగాంధీ కుటుంబానికి గొప్ప అనుబంధం ఉందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయడంలో సోనియా గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు వి హనుమంతరావు తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు



విజయవాడ, మే 21, (వాయిస్ టుడే) : ఆంధ్రప్రదేశ్‌లో పాలన పూర్తిగా గాడి తప్పిందన్నారు వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్. చంద్రబాబు క్రిమినల్ బ్రెయిన్‌తో వైసీపీ నేతలే టార్గెట్‌గా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన యాక్టీవ్‌గా ఉండరని, అందుకే నీతిమాలిన రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ఆఖరి పాలన సమయంలోనైనా ప్రజలకు మంచి చేయాలని జగన్ సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెట్రోల్ ధరలు తగ్గించాలని లీటర్‌పై 8 రూపాయల వరకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను జంగిల్ రాజ్‌గా మార్చేసి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు జగన్. రెండేళ్లలో ప్రజలకు మంచి చేయకపోగా ప్రశ్నించి వారిపై కేసులతో కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో విచ్చల విడిగా అవినీతి, దోపిడీ జరుగుతోందన్నారు. తనకు ప్రతికూలంగా ఏదైనా విషయం వస్తే దాన్ని డైవర్ట్ చేయడానికి మరో రాజకీయ అలజడి రేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తే ఆయనకు బీపీ పెరుగుతుందని ఎద్దేవా చేశారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలు పెట్టాలని అందుకే తాము మావిగన్ అనే ప్రతిపాదన తీసుకొచ్చామన్నారు జగన్. ఆ పదం వింటేనే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చంద్రబాబు చేస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తి సీఎంగా ఉండటం రాష్ట్రం చేస్కున్న దురదృష్టమని ఆరోపించారు. ఆచరణ సాధ్యం కాని అమరావతి వల్ల భవిష్యత్‌లో కూడా ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అమరావతి కోసం 47 వేల కోట్లు అప్పులు చేశారని, రాష్ట్ర ఖజానా నుంచి 9 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారని తెలిపారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ పర్మినెంట్ బిల్డింగ్స్ అంటూ కొత్త నాటకానికి తెర తీశారని అన్నారు. కేవలం ఐదు బిల్డింగ్‌ల కోసం చేస్తున్న ఖర్చు చూసి జనం నివ్వెరపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆ ఐదు బిల్డింగ్స్ కోసం చదరపు అడుగు కోసం 20, 427 రూపాయలు ఖర్చు

మిగతా 2లో

## మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే) : నగర మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ గురువారం నాడు మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించారు. పూజ కార్యక్రమాల అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు మరియు కేశవరావు ఆశీర్వాదాలతో చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గద్వాల్ విజయలకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్, మంత్రులు పొనం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి.. మాజీ మంత్రి గీతారెడ్డి ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియకు శ్రీకారం

**119 నియోజకవర్గాలకు ఇన్‌చార్జీల నియామకం**



హైదరాబాద్, మే 21 (వాయిస్ టుడే) : బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు పార్టీ అధినేత K. Chandrashekar Rao (కేసీఆర్) కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జీలను నియమిస్తూ పార్టీ ప్రకటించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇన్‌చార్జితో పాటు ఒక ఐటీ నిపుణుడిని నియమించి, హైదరాబాద్‌లోని తెలంగాణ

- మిగతా 2వ పేజీలో

వాయిస్

హైదరాబాద్
శుక్రవారం 22 మే 2026

# కార్మికులకు వేతనాలు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

పెంపు నిర్ణయాలను, విధివిధానాలను వివరించారు. ఇక రాష్ట్రంలోని కార్మికులను ప్రభుత్వం మూడు జోన్లుగా విభజించింది. కార్పొరేషన్ల పరిధిలో ఉండే కార్మికులను గ్రేడ్ 1గా.. మున్సిపాలిటీ పరిధిలో ఉండే కార్మికులను గ్రేడ్ 2గా.. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్మికులను గ్రేడ్ 3గా పేర్కొంది.ఇక అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ అంటూ నాలుగు కేటగిరీలుగా కార్మికులను విభజించి వారికి కనీస వేతనాలను పెంచుతున్నట్లు చెప్పారు. జోన్ 1లో కనీస వేతనం ప్రస్తుతం రూ.12,750 ఉండగా.. దాన్ని రూ.16 వేలకు పెంచారు. ఇక స్కిల్డ్ కార్మికులకు రూ.13,772 గా ఉన్న జీతాలను రూ.18,500లకు పెంచారు. ఇక జోన్ 1లో సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.13,592 నుంచి రూ.17000 పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసి చూపించిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలోని కార్మికుల సంక్షేమానికి తమ సర్కార్ కట్టుబడి ఉందని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ సర్కార్ రాష్ట్రంలోని కార్మికులను పట్టించుకోలేదని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. కార్మికుల కనీస వేతనాలపై సబ్‌కమిటీని వేసినట్లు చెప్పారు. దీంతో కోటి 11 లక్షల మందికి మేలు జరుగుతుందని వివరించారు.

## రుణా రికవరిలో RBI మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

పరిహారంగా చెల్లించాలని పేర్కొంది.లోన్ రికవరీ కోసం బ్యాంకు ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు చేసే అన్ని కాల్స్ సమయం, నెంబర్లను రికార్డు చేయాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. అలాగే వారు చేసే ఆడియో, టెక్ట్ సంభాషణలను భద్రపరచాలని బ్యాంకులకు సూచించింది. రుణాల వసూళ్లలో లోన్ ఏజెంట్లు లేదా ఉద్యోగులు అసభ్యపదజాలం, బెదిరింపులకు దిగడం వంటివి చేయకూడదని పేర్కొంది. కష్టమర్ల వ్యక్తిగత విరాలు, ఆడియా లేదా వీడియో రికార్డులను సోషల్ మీడియాలో పెట్టడం, సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్య సందేశాలు పంపడం, కాల్స్ చేసి పదేపదే వేధించడం వంటివి చేయకూడదని ఆర్బీఐ ప్రతిపాదించింది.

## చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని పాత లెక్క ప్రకారం ఇది ఐదు వేలే అన్నారు. తెలంగాణ నిర్మించిన సచివాలయానికి కూడా అంత ఖర్చు కాలేదని, ప్రపంచంలోని ఏ కట్టడాలకు ఇంత ఖర్చు చేయడం లేదని చెప్పారు. ఇది కేవలం నిర్మాణ ఖర్చు మాత్రమేనని ఇంకా ఫర్నీచర్, ఇంటీరియర్ లెక్కలు వేసుకుంటే అది 30 వేలు దాటిపోతుందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి నిర్మాణానికి కిలోమీటర్‌కు 24 కోట్లు ఖర్చు అవుతుందని కేంద్రం చెప్పిందని చంద్రబాబు మాత్రం అమరావతిలో రోడ్లకు కిలోమీటర్‌కు 53 కోట్లు ఖర్చు చేస్తున్నారని జగన్ తెలిపారు. బిల్డింగ్స్, రోడ్ల విషయంలోనే కాకుండా ప్లాట్ల కేటాయింపులో కూడా స్కామ్ జరుగుతోందని ఆరోపించారు. సామాన్యులకు చెరువుల్లో, కుంటల్లో, ప్లాట్లు కేటాయిస్తూ సన్నిహితులకు మాత్రం రోడ్ల పక్కనే భూములు ఇప్పించారని ఆరోపించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అన్న వ్యక్తి తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేశారని జగన్ ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామనని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని పెంచేశారని మండిపడ్డారు. కోవిడ్ టైంలో కూడా తాము రూపాయి మాత్రమే పెంచామని తర్వాత పెంచలేదని గుర్తు చేశారు. ఇంధన సంక్షోభంలో కూడా చంద్రబాబు స్కామ్‌లు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఉన్న లెక్క ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ లీటర్‌కు 8 రూపాయలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు

చంద్రబాబులే హత్యా రాజకీయాలు అని ఆరోపించిన జగన్ చెడ్డోడినైతే తాతను చంపిన వాళ్లు ప్రశాంతంగా ఉండేవాళ్లా అని జగన్ ప్రశ్నించారు. జగన్ నైజానికి ఇదే నిదర్శమని అన్నారు. చంద్రబాబులా తన తండ్రి హత్యా రాజకీయాలు నేర్పించలేదని అన్నారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయనకు 80 ఏళ్లు వస్తాయని చెప్పారు. ఈ వయసులోనూ ఇలాంటి దౌర్భాగ్యపు రాజకీయాలు చేయడానికి సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తుంటే తాను మాత్రం విలువలు, విశ్వసనీయతతో రాజకీయం చేస్తున్నామన అందుకు గర్వంగా ఉందన్నారు.




## బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

భవన్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటికే సభ్యత్వ నమోదుకు సంబంధించిన డిజిటల్ యాప్‌కు తుది మెరుగులు దిద్దుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. త్వరలోనే యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ పూర్తి చేసిన అనంతరం, జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నారు. ప్రతి నియోజకవర్గంలోని బూత్‌ల సంఖ్యకు అనుగుణంగా ఒక్కో బూత్‌కు ఇద్దరు కార్యకర్తలకు వారం రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకు హాజరయ్యే వారికి భోజన వసతులు కూడా కల్పించనున్నట్లు పార్టీ వెల్లడించింది.

రాష్ట్ర కమిటీ నియమించిన ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్‌చార్జీల పర్యవేక్షణలో ఈ మొత్తం కార్యక్రమం జిల్లా వారీగా నిర్వహించబడనుంది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తైన వెంటనే సభ్యత్వ నమోదు తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా ప్రారంభించనున్నారని, పార్టీ ముఖ్య నేతలందరూ పాల్గొంటారని సమాచారం. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ భావిస్తోంది. అనంతరం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని కమిటీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, నిర్ణీత గడువులో కమిటీల ఏర్పాటు పూర్తి చేయనున్నారు. తదుపరి పార్టీ శిక్షణా శిబిరాలు నిర్వహించి సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించనున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జీలను బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా నియమించింది. నియామకాల్లో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు, మహిళా నేతలకు ప్రాధాన్యం కల్పించింది.



# ఇక రణమే.... భగీరథ్ చిచ్చు...

హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే): తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలున్నాయి. అయితే బీజేపీ -- బీఆర్ఎస్ ఒక్కటేనని అధికార కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ ఆరోపిస్తూ వస్తోంది. ఆ రెండు పార్టీల మధ్య తెరవెనుక పొత్తు ఉందని చెప్తూ వచ్చింది. అయితే ఇప్పుడు అలాంటి ఊహాగానాలకు తెరపడింది. బండి భగీరథ్ కేసు వ్యవహారం ఆ రెండు పార్టీల మధ్య గ్యాప్ పెంచేసింది. భగీరథ్‌పై నమోదైన కేసు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్రంలో పొత్తుల సమీకరణాలను మార్చేసినట్లు అర్థమవుతోంది. ఢిల్లీ పెద్దలపై ఈగ వాలనివ్వకుండా కేవలం రాష్ట్ర స్థాయి నేతలనే టార్గెట్ చేస్తూ వస్తున్న గులాబీ బాసులు.. ఒక్కసారిగా రూట్ మార్చారు. తాజా పరిణామాలతో తెలంగాణ పీఠం కోసం పక్కాగా త్రిముఖ పోరు ఖాయమనే విషయం స్పష్టమైంది.బండి భగీరథ్ ఉదంతాన్ని ఒక సాధారణ లీగల్ ఇష్యూగా వదిలేయడానికి బీఆర్ఎస్ అస్సలు సిద్ధపడలేదు. దొరికిన అస్త్రాన్ని పదునుపెట్టి కమలనాథుల గుండెల్లో దింపింది. బండి సంజయ్‌ను కేంద్ర మంత్రిమండలి నుంచి బర్తరఫ్ చేయాలంటూ స్వయంగా కేటీఆర్ రంగంలోకి దిగడం, రాష్ట్రవ్యాప్తంగా గులాబీ కేడర్ రోడ్లపైకి వచ్చి నిరసనలతో హోరెత్తించడం చూసి బీజేపీ మైండ్ బ్లాంక్ అయింది. తమతో సయోధ్య, గియోధ్య లాంటి ముచ్చట్లేవీ లేవని, అవకాశం దొరికితే చట్టపరమైన ఉచ్చులతో రాజకీయ సమాధి కట్టడానికి బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుందనే చేదు నిజం ఢిల్లీ పెద్దలకు ఈ దెబ్బతో అర్థమైంది.ఈ దెబ్బతో బీజేపీ అధిష్టానం తన సాఫ్ట్ కార్నర్ వ్యూహాన్ని చెత్తబుట్టలో పారేసింది. ఇప్పటివరకు బీఆర్ఎస్ పట్ల ప్రదర్శిస్తూ వచ్చిన వ్యూహాత్మక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాలని ఢిల్లీ బాసులు డిసైడ్ అయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన చారిత్రాత్మక విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న కమలదళం.. తన నెక్ట్స్ మెయిన్ టార్గెట్‌గా తెలంగాణను ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. బెంగాల్ తరహాలోనే ఇక్కడ కూడా ప్రత్యర్థులను తుడిచిపెట్టే అగ్రెసివ్ పాలిటిక్స్‌కు తెరలేపింది. బీఆర్ఎస్ వేసిన రివర్స్ గేర్ కమలనాథులను మరింత రెచ్చగొట్టడంతో.. ఇక గులాబీ పార్టీని క్షేత్రస్థాయిలో నామరూపాలు లేకుండా చేయడమే ఏకైక ఎజెండాగా బీజేపీ తన అసలైన రాజకీయ వేట ప్రారంభించబోతున్నట్టు సమాచారం.

బండి భగీరథ్ పోక్సో కేసు సెగలు కాస్త చల్లబడటమే ఆలస్యం.. బీఆర్ఎస్ పై బీజేపీ ప్లాన్ అమలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.మొత్తానికి బండి భగీరథ కేసు కేవలం ఒక వ్యక్తిగత వివాదంగా మిగిలిపోలేదు. తెలంగాణ భవిష్యత్తు పొత్తుల పటాన్ని, పొలిటికల్ రూట్ మ్యాప్‌ను మార్చేసిన ఒక బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఇకపై ఎలాంటి లోపాయికారీ పొత్తులకు ఛాన్స్ ఉండకపోవచ్చు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒంటరిగానే రణరంగంలోకి దూకడం పక్కాగా కనిపిస్తోంది.

# తెలంగాణలో నకిలీ క్లినిక్‌లు

### అనుభవమే అర్హతగా అల్లోపతి వైద్యం

హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే): సరైన వైద్య పట్టా లేకుండా, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ మున్నాభాయ్‌లపై చర్యలు తీసుకోవడంలో వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం వహిస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 600 ఎఫ్ఐఆర్‌లు నమోదైనప్పటికీ, తదుపరి కార్యాచరణ ముందుకు సాగకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్లినిక్‌లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నా, ఉన్నతాధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి.

**మొత్తం తనిఖీ చేసిన క్లినిక్‌లు: 1200**

**నకిలీవిగా తేలిన క్లినిక్‌లు: 800**

**నమోదైన ఎఫ్ఐఆర్‌లు: 600**

హైదరాబాద్ వాటా: నకిలీ వైద్యుల్లో 80 శాతం మంది ఒక్క గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉండటం గమనార్హం. ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే 200లకు పైగా కేసులు నమోదైనా, చర్యలు శూన్యం కావడంతో టీజీఎంసీ ఇప్పుడు హైకోర్టులో పిల్ వేసేందుకు సిద్ధమవుతోంది. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ నకిలీ క్లినిక్‌లు భారీగా వెలిశాయి.కొందరు ఆసుపత్రుల్లో సహాయకులుగా పనిచేసి, ఆ అనుభవంతో ఏకంగా క్లినిక్‌లు నడుపుతుండగా.. మరికొందరు హోమియోపతి చదివి అల్లోపతి వైద్యం చేస్తున్నారు. ఇంకొందరు ఆర్ఎంపీలుగా పనిచేస్తూ ఏకంగా 10-15 పడకల ఆసుపత్రులనే నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. వీరు అవసరం లేకున్నా అధిక మోతాదులో యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్టెరాయిడ్స్ వంటి మందులు ఇస్తూ రోగుల మూత్రపిండాలు, ఇతర అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నారు. తెలంగాణ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం , నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం సెక్షన్లు 34, 35 ప్రకారం నకిలీ వైద్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పోలీసుల సహకారంతో క్లినిక్‌లను సీజ్ చేసే అధికారం ఉన్నా, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. అధికారులు తనిఖీలు చేసినప్పుడు క్లినిక్‌లు మూసివేసి, కొద్దిరోజుల తర్వాత మరో పేరుతో మళ్లీ దందాను మొదలుపెడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ నకిలీ వైద్యులపై తక్షణమే ఉక్కుపాదం మోపాలని వైద్య నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

## 3 గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయి: మంత్రి పొన్నం

**హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే) :** మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలపై ప్రిన్సిపల్ లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి,మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల సెక్రటరీ సైదులు, ఆర్సీవో లు,ప్రిన్సిపల్ లు,ఇతర అధికారులు పాల్గొన్నారు. 100 శాతం అత్యుత్తమ ఫలితాలు సాధించిన గురుకులాల పాఠశాలల ప్రిన్సిపల్ లను




మంత్రి సత్కరించారు.మంత్రి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 100 శాతం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్ లకు అభినందనలు ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల పాఠశాలలు ఈసారి మరిన్ని మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలి. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రధాన్యత ఇస్తుంది గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచుకున్నాం. ప్రిన్సిపల్ లకు అభినందనలు. పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో,అధ్యాపకుల విశ్వాసంతో పంపిస్తున్నారు. పిల్లలు బాధ్యతగా ఎదగాలని స్కూల్స్ లలో పంపిస్తున్నారు మంచైనా,చెడైనా మీరే దిక్సూచి. విద్యా బోధన,క్రీడల అంశాలు, సైన్స్, కరికులం యాక్టివిటీస్ అన్ని అంశాలపై విద్యార్థులకు పట్టు సాధించేలా కృషి చేయాలి 2026-27 సంవత్సరాన్ని మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలని అన్నారు.

## జూన్ 2 నుంచి మద్యం ధరల పెంపు

హైదరాబాద్, మే 21, ( వాయిస్ టుడే ): రాష్ట్రంలో మందుబాబులకు భారీ షాక్ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. జూన్ 2 తర్వాత మద్యం ధరలు పెంచేందుకు సర్కార్ కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ పూర్తి అయినట్లు సమాచారం. మద్యం ధరల పెంపునకు సంబంధించి.. ఇప్పటికే కమిటీ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు తెలుస్తోంది. మరోవైపు.. మద్యం తయారీ కంపెనీల నుంచి వస్తున్న ఒత్తిడి నేపథ్యంలో ధరలు పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. కమిటీ సిఫార్సుల కంటే తక్కువగానే ప్రభుత్వం ధరలు పెంచనుంది.తెలంగాణలో మద్యం ప్రియులకు షాక్ ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెడీ అయినట్లు తెలుస్తోంది. త్వరలోనే రాష్ట్రంలో మందు, బీర్ల ధరలు పెరగనున్నాయని సమాచారం. రాష్ట్రంలో మద్యం ధరల పెరుగుదలకు సంబంధించి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటికే సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీ తర్వాత.. అన్ని రకాల మద్యం ధరలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. మద్యం ధరలను పెంచాలని ఇప్పటికే తయారీ కంపెనీల నుంచి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.అదే సమయంలో గతంలో పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన సమయంలోనే మద్యం ధరలను పెంచాలని మద్యం తయారీ కంపెనీలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే యుద్ధం ఎఫెక్ట్ సీసాల తయారీపైనా పడటంతో.. వాటి ధరలు పెరిగాయి. ఇక మద్యం ధరలో సీసాల తయారీ ఖర్చు ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు దాదాపు రెట్టింపు కావడంతో సీసాల తయారీ ఖర్చు 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో వాటికి అనుగుణంగా ధరలను పెంచాలని కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.ఇక అన్ని మద్యం బ్రాండ్లపై కనీసం 10 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపడుతోంది. దీంతో సాధారణ, మీడియం బ్రాండ్లతో పాటు ప్రీమియం బ్రాండ్ల మద్యం ధరలు కూడా భారీగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక పెంచిన మద్యం ధరల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు అదనంగా ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ఆర్థిక, అబ్కారీ శాఖలు చర్యలు తీసుకుంటున్నాయి.మరోవైపు.. మద్యం ధరల పెంపు , ఆదాయ వనరులకు సంబంధించిన అధ్యయనం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతంలోనే ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయగా.. ఆ కమిటీ ఇప్పటికే సర్కార్‌కు కీలక ప్రతిపాదనలు అందించింది.

# వివాదాస్పద వ్యాఖ్యనుంచి వ్యవస్థీకృత రాజకీయం వైపు కాక్రోచ్ జనతా పార్టీ

నేపాల్‌లో మాదిరిగానే భారతదేశంలోని జెన్ జీ (Gen Z) యువత ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది. దాని పేరే కాక్రోచ్ జనతా పార్టీ. దాని పూర్తి కథ ఏమిటనే వివరాల్లోకి వెళితే...ఇటీవల, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ఒకానొక కేసు విచారణ సందర్భంలో, ఉద్యోగం సంపాదించడంలో విఫలమైన దేశ నిరుద్యోగ యువతనుద్దేశించి, వ్యవస్థకు పట్టిన బొద్దింకలుగా సంభోదించారు. ఆ వ్యాఖ్యల పట్ల తీవ్ర మైన వ్యతిరేకతతో,దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ఒక ఉద్యమం ప్రారంభమైంది, అది ఇప్పుడు ప్రవాస భారతీయులను సైతం కుదిపి మరింత పెద్దగా మారి కాక్రోచ్ జనతా పార్టీగా అవతరిం చింది. వారు తమను తాము యువ రాజకీయ కూటమిగా చెప్పుకుంటున్నారు. ఈ తీవ్రమైన వ్యాఖ్య దేశ యువతలో విస్తృత వ్యతిరేక తను రేకెత్తించడతో పాటు, యువత రాజకీయంగా సంఘటితం కావడానికి భారతీయ యువతను ఒక్కతాటి మీదకు తెచ్చేంతగా ప్రేరేపిస్తోంది.ఈ ఉద్యమం ఆన్‌లైన్‌లో వేగంగా ఆదరణ పొందుతూ యువతకు ప్రాతినిధ్యం వహించే రాజ కీయ వేదికగా మారుతోంది. మహువా మోయిత్రా, కీర్తి ఆజాద్ వంటి ఎంపీలు కూడా వారికి బహిరంగంగా మద్దతు తెలపడం విశేషం. ఈ ఉద్యమాన్ని బోస్టన్ విశ్వవిద్యాలయం నుండి పోస్ట్-గ్రాడ్యుయే షన్ పూర్తి చేసిన 30 ఏళ్ల వ్యక్తి అభిజీత్ ప్రారంభించారు.




అతను 2020 నుంచి 2022 వరకు ఆప్ పార్టీ వాలంటీర్‌గా కూడా పని చేశాడు. వ్యంగ్యం నుంచి పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ ఒక వెబ్ సైట్‌ను అలాగే నిర్దిష్టమైన మనిఫెస్టోను సైతం తయారు చేసింది.

**కాక్రోచ్ జనతా పార్టీ మ్యానిఫె స్టోలోని ముఖ్యమైన అంశాలు:** వివిధ రంగాలలో మహిళలకు 50% రిజర్వేష న్,లింగ సమానత్వం మరి యు మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం. రిలయన్స్ (అంబానీ) మరియు అదానీ వంటి ప్రధాన కార్పొరేట్ సంస్థల యాజమాన్యంలో ఉన్న న్యూస్ ఛానెళ్ల లైసెన్సులను రద్దు చేయడం ద్వారా స్వతం త్ర మీడియాను ప్రోత్సహించ డం.తద్వారా మీడియా గుత్తా ధిపత్యాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యం.రాజకీయ పార్టీలు ఫిరాయించే ఏ రాజకీయ నాయకుడైనా 20 ఏళ్ల రాజకీయ నిషేధాన్ని ఎదుర్కోవాలనే సంస్కరణ, రాజకీయ అవకాశవాదాన్ని అరికట్టడం మరియు పార్టీ సిద్ధాంతాల పట్ల నాయకుల విధేయతను ప్రోత్సహించడం దీని లక్ష్యం.

కాక్రోచ్ జనతా పార్టీ తన దృక్పథాన్ని మెరుగుపరచు కోవడానికి ప్రజల భాగస్వా మ్యాన్ని మరియు అభిప్రా యాన్ని కోరుతోంది అలాగే సోషల్ మీడియా కామెంట్ల ద్వారా కొత్త కొత్త అభిప్రాయా లు,చర్చలకు పిలుపునిస్తోంది. రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిణామాలలో ముందుండటానికి,తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫార మ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని తెలుసు కోవాలని ఈ ఉద్యమ అనుచ రులను సైతం ప్రోత్సహిస్తు న్నది.కాక్రోచ్ జనతా పార్టీ, యువత పై చేసిన అవమాన కరమైన వ్యాఖ్య యువతలో ఒక ఐక్యతా నినాదంగా మార్చింది. మొత్తమ్మీద కాక్రోచ్ జనతా పార్టీ ప్రస్తుతం దేశంలో యువ త నేతృత్వంలో మొదలైన ఒక ముఖ్యమైన,అభివృద్ధి చెందుతున్న రాజకీయ ఉద్యమమని చెప్పవచ్చు.ఒక వివాదాస్పద వ్యాఖ్య నుండి పుట్టి,స్పష్టమైన విధానపరమై న డిమాండ్లతో ఒక వ్యవస్థీ కృత వేదికగా రూపుదిద్దు కుంది.మహిళా రిజర్వేషన్, స్వతంత్ర మీడియా మరియు రాజకీయ నైతికతనే అజెండా గా చేసుకుని ప్రస్తుతం దేశం లో చలామణిలో ఉన్న పార్టీల ను సవాల్ చేస్తున్నట్లైంది. ఇక ఇప్పటి నుంచి ఈ ఉద్య మం ఎటు దారి తీస్తుందో వేచి చూడాలి.

# గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు

## ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు

పటాన్ చెరు (వాయిస్ టుడే): భారతదేశంలో ప్రాక్టీస్-ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 26-27 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండీఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.

ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యా రంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్ వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు. పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు.

ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను ఎవవఎస్త్రఖుఎ.వంబ కు ఈ-మెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575కు ఫోన్ చేయడం ద్వారా గానీ సంప్రదించాలని ఆయన సూచించారు.



## మల్కాజ్గిరి కమిషనర్‌ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందం

### ఉప్పల్ నియోజకవర్గ ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ

నాచారం (వాయిస్ టుడే): మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో బీజేపీ ప్రతినిధి బృందం కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించింది. ఈ సమావేశంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్‌తో పాటు బేతి సుభాష్ రెడ్డి, గొరిగే కృష్ణ, పోతగాని గోపాల్ గౌడ్, అంబటి వెంకటాచలం, తిండేరు హనుమంతరావు, జి. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పారిశుద్ధ్య సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, దోమల నివారణ చర్యలు, జనాభా లెక్కలు, త్వరలో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ కార్యక్రమం, ఇంటి నంబర్ల కేటాయింపు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై కమిషనర్‌తో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని, అనేక పనులు కుంటుపడి నత్తనడకన కొనసాగుతున్నాయని బీజేపీ ప్రతినిధి బృందం కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లింది. ప్రజలకు మౌలిక వసతులు సకాలంలో అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది.అలాగే త్వరలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి బీఎల్‌వోలకు తగిన అవగాహన, నైపుణ్యం లేని సిబ్బందిని నియమించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు మరియు ఇతర విభాగాలకు చెందిన సిబ్బందిని సరైన శిక్షణ లేకుండా ఎస్ఐఆర్ విధుల్లో నియమించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుభవం కలిగిన సిబ్బందిని నియమించాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని బీజేపీ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది.

## నేడు డంపింగ్ యార్డ్‌ను సందర్శించనున్న ఎంపి ఈటల, కార్పొరేషన్ కమీషనర్, కాలుష్య అధికారులు

నాగారం, మే 21:-(వాయిస్ టుడే): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను సందర్శించడానికి శుక్రవారం 22 తేదీన ఉదయం ఎంపీ ఈటెల రాజేందర్, మరియు ఎమ్మెల్యేలు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు, వివిధ స్థాయిలలోని అధికారులు మరియు అన్ని పార్టీల నాయకులు పరిశీలించనున్నారు. కావున మన మున్సిపల్ కార్పొరేషన్ లోని సీనియర్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, పదాధికారులు మరియు కార్యకర్తలు, ప్రజలందరూ తప్పకుండా పాల్గొనగలరని కోరుచున్నాము.. ఉదయం 9 గంటలకు జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ అందరి సమస్య పరిష్కారం కోసం అందరూ వస్తున్నారని, కావున దమ్మాయిగూడ నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని దమ్మాయిగూడ మునిసిపల్ కార్పొరేషన్ డివిజన్ 4 బిజెపి పార్టీ అధ్యక్షుడు తోట నరేష్ కోరారు.

## పింకేష్ కుమార్ దుండిగల్ సర్కిల్‌లో జనగణన పనులపై సమీక్ష నిర్వహణ




కుత్బుల్లాపూర్ మే 21(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్, ఐఏఎస్ దుండిగల్ సర్కిల్‌ను సందర్శించి, జనగణన కార్యక్రమంపై అన్ని నోడల్ అధికారులు మరియు సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడం, సమాచారం సక్రమంగా నమోదు చేయడం వంటి అంశాలపై అవసరమైన సూచనలు జారీ చేశారు.అనంతరం జోనల్ కమిషనర్ ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఎన్యూమరేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే పనులు ఖచ్చితత్వంతో మరియు సమర్థవంతంగా జరుగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించి, సిబ్బందికి తగిన మార్గదర్శకాలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకట మణి కరణ్ , ఏ ఎం సి లక్ష్మయ్య, ఏసీపీ శ్రీనివాస్, డి వై ఈ ఈ అన్వేష్ రెడ్డి, ఎ ఈ సురేందర్ నాయక్, సెన్సస్ సూపర్వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

### చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ మే 21(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక, రంగాల్లో మరియు ఐటీ , టెలికమ్యూనికేషన్ రంగాల్లో భారత దేశంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి భారతదేశ అభివృద్ధికి కృషి చేశారని, అతి పిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టి అనేక రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ గణేష్ గడ్డ దేవాలయానికి ప్రత్యేక ర్యాంపు

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### జాతీయ రహదారి విస్తరణ అధికారులతో సమీక్ష



పటాన్ చెరు (వాయిస్ టుడే): జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల శ్రీ గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక గణపతి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ర్యాంపు, మెట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం జాతీయ రహదారి విస్తరణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, ఆలయ కమిటీ పాలకవర్గం, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయం సమీపంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే గణేష్ గడ్డ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందని తెలిపారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గుడి సమీపంలో చేపడుతున్న పనుల మూలంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ రహదారి నుండి నేరుగా దేవాలయం పరిసరాల్లోకి వచ్చే విధంగా ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు, స్వాగత తోరణం నుండి ఆలయం వరకు మెట్ల నిర్మాణం, నూతన ఆర్చ్,.గుడి చుట్టూ 50 అడుగుల సామర్థ్యంతో సిసి ఫ్లోరింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పైన పేర్కొన్న పనులన్నీ పూర్తి చేయాలని జాతీయ రహదారుల డిఈ రామకృష్ణను ఆదేశించారు.

ఎటువంటి ఇబ్బందులు తలెత్తకపోతే.. గుడి సమీపంలో అండర్ పాసెజ్ సైతం నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, స్థానిక కౌన్సిలర్లు రాజు, లత వెంకటేష్, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య, సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, శ్రీకాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అధికారికంగా మహిళా కమిషన్ సభ్యురాలుగా నూనవత్ రాధ

### మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన అన్నోజిగూడ 10 వ వార్డు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్, మే 21 : సామాన్య కార్యకర్త స్థాయి నుండి మహబూబాద్ జిల్లా,మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా నేడు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు వరకు ఆమె ప్రస్తావం అమోఘం, కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉండి పేద ప్రజల సంక్షేమమే తన దేహంగా ముందుకు నడుస్తూ నేను ఉన్నానంటూ భరోసా ఇస్తూ అంచేలు అంచేలుగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంది.ఆమె చేసిన సేవలకు గాను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈరోజు బుద్ధ భవన్ లో అధికారికంగా తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలుగా అరుదైన గౌరవం లభించింది. అధికారికంగా గురువారం రోజు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ సర్కిల్ పోచారం మున్సిపల్ అన్నోజిగూడ డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10వ వార్డు కాలనీ జనరల్ సెక్రెటరీ సోల్లెటి రఘు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా నియమితులైన నూనవత్ రాధ ను తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ, మహిళల రక్షణ హక్కుల కోసం తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సొల్లేటి రఘు, గడ్డం రాజేందర్,ముద్దన్న మల్లికార్జున్,నునవత్ శ్రీను పాల్గొన్నారు.

## ఓయూ సీఈ --స్మార్ట్‌బ్రిడ్జ్ మధ్య అవగాహన ఒప్పందం

### విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు




హైద్రాబాద్ (వాయిస్ టుడే): ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల, స్మార్ట్‌బ్రిడ్జ్ సంస్థ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దే లక్ష్యంతో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు, అనుభవాత్మక అభ్యాస (ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్) కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఒప్పందం ఓయూ సీఈ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో స్మార్ట్‌బ్రిడ్జ్ తరపున వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్) ఎస్. శ్రీదేవి, లీడ్ యాక్సిలరేటర్ (రోబోటిక్స్ ఉ ఐఓటీ) డా. డి. నరేందర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు సిద్ధాంతపరమైన విద్యతో పాటు ప్రాయోగిక అనుభవాన్ని అందించడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతలపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందడంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో వారు సిద్ధమవుతారని పేర్కొన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ వ్యవస్థాపకుడు, సీఈఓ కె. అమరేందర్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ నిపుణుల ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు, వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులు, పరిశ్రమ ఆధారిత శిక్షణా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా విద్యార్థుల ఉద్యోగావకాశాలు పెరగడంతో పాటు వారి వృత్తి అభివృద్ధికి కూడా గణనీయమైన దోహదం అందనుంది.

## జాడి రమేష్‌కు ఓయూ నుంచి డాక్టరేట్



నాచారం (వాయిస్ టుడే):ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి సీనియర్ ప్రొఫెసర్ వీరనేని జగదీశ్వరరావు పర్యవేక్షణలో " పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఇన్ పంచాయతీ రాజ్ ఇనిస్టిట్యూషన్స్ : ఏ కే స్టడీ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ " అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకుగాను జాడి రమేష్ కు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం డాక్టరేట్ ను ప్రకటించింది. కరీంనగర్ నగరపాలక సంస్థ మల్కాపూర్ . 16వ. డివిజన్ చెందిన .జాడి . శాంతమ్మ కనకయ్య. దంపతుల కుమారుడు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు జిల్లా పరిషత్లలో మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం ఎలా ఉంది... దీని ద్వారా మహిళా సాధికారిత ఎలా సాధ్యమవుతుంది అనేదానిపై కరీంనగర్ జిల్లాలో జాడి రమేష్ విస్తృతంగా పరిశోధించారు. తన పరిశోధనకు సహకరించిన పీహెచ్డీ సూపర్వైజర్ ప్రొఫెసర్ వీరనేని జగదీశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఓయూ సోషియాలజీ హెడ్ ప్రొఫెసర్ పి విష్ణుదేవ్, బి ఓ ఎస్ చైర్మన్ డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేణి, డాక్టర్ సిహెచ్ పరందాములు లకు జాడి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## నాగారం, రాంపల్లి అల్ కాలనీస్ అసోసియేషన్ సమావేశం

నాగారం, మే 21:-(వాయిస్ టుడే): నాగరం,రాంపల్లి మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయపురి కాలనీలో ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం గురువారం విజయవంతంగా జరిగింది. విజయపురి, హరితపురి, శివశక్తి సాయి, సింహపురి, విష్ణుపురి, భాగ్యనగర్, బాపూజీనగర్, వెంకటేశ్వర కాలనీల ప్రజా సమస్యలపై చర్చించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్ణయించారు. ఈ సమావేశంలో ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కే. జీవన్ రెడ్డి, అధ్యక్షులు వేణుగోపాల్, సాయినాథ్ గౌడ్, దేవివర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో కలిసి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.



## సెంట్రింగ్ కాంట్రాక్టర్ల నిరసన 5వ రోజుకు చేరిక

### నాచారం చౌరస్తాలో వంటావార్పుతో ఆందోళన, ఇంద్రాపార్క్‌లో మహాధర్నా

నాచారం (వాయిస్ టుడే): సెంట్రింగ్ పనులకు తగిన రేట్లు అమలు చేయాలని, మధ్యవర్తుల వ్యవస్థను తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ చేపట్టిన ఆందోళన ఐదో రోజుకు చేరుకుంది. నాచారం జోన్ సెంట్రింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాచారం చౌరస్తాలో గురువారం వంటావార్పు నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఇంద్రాపార్క్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ "మేస్త్రీలకు హఠావో.. సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు బచావో" నినాదంతో తమ సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్లను ఆర్థికంగా దెబ్బతీస్తున్న మధ్యవర్తుల వ్యవస్థను తొలగించి, సెంట్రింగ్ పనులకు సరైన రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సంఘం ప్రధాన డిమాండ్లలో 10 అడుగుల ఎత్తు జాక్ సెంట్రింగ్ పనులకు ఎస్ఎఫ్‌టీకి రూ.51 అమలు చేయడం, ప్రతి అంతస్తుకు 10 శాతం లిఫ్టింగ్ ఛార్జీలు ఇవ్వడం, బిల్డర్లు మరియు గృహనిర్మాణదారులు సెంట్రింగ్ కాంట్రాక్టర్లతో నేరుగా ఒప్పందాలు చేసుకోవడం ఉన్నాయి. సంఘ నాయకులు రత్లవత్ రాములు నాయక్, సంఘముల శ్రీనివాస్ కుర్మ (వైస్ ప్రెసిడెంట్), వి. సంతోష్ నాయక్, దేవేందర్, శేఖర్, రమేష్, మధు, లక్ష్మణ్ ఠాగూర్ తదితరులు మాట్లాడుతూ, 2016లో సెంట్రింగ్ పనులకు ఎస్ఎఫ్‌టీకి రూ.40గా నిర్ణయించామని, ప్రతి ఏడాది ఒక రూపాయి చొప్పున పెంచాలని నిర్ణయించినప్పటికీ అది అమలు కాలేదని తెలిపారు. మొలలు, చెక్కలు, వాల్ ప్లేట్లు, రవాణా ఖర్చులు, లోడింగ్--అన్‌లోడింగ్ వ్యయాలు, కార్మికుల కూలీలు భారీగా పెరిగినా సెంట్రింగ్ రేట్లు పెరగకపోవడం వల్ల కాంట్రాక్టర్లు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారని పేర్కొన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పని చేస్తున్న కాంట్రాక్టర్లు కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎలక్ట్రిషియన్‌లు, ప్లంబర్లు, కార్పెంటర్లతో బిల్డర్లు నేరుగా ఒప్పందాలు చేసుకుంటున్నట్లే సెంట్రింగ్ కాంట్రాక్టర్లతో కూడా నేరుగా చర్చలు జరపాలని కోరారు. ప్రస్తుతం పలువురు సెంట్రింగ్ కాంట్రాక్టర్లు తమ మెటీరియల్‌ను స్క్రాప్‌కు విక్రయించి ఆటో, క్యాబ్ డ్రైవర్లుగా మారే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## కుల గణనపై సుప్రీంకోర్టు వైఖరి కీలకం

### జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

హైదరాబాద్, మే 21: కుల గణన ప్రక్రియకు అడ్డంకిగా మారిన ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు తిరస్కరించడం దేశ రాజకీయ - సామాజిక చరిత్రలో అత్యంత కీలక పరిణామమని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం కాచిగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు, వెనుకబడిన వర్గాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అంశానికి న్యాయవ్యవస్థ నుంచి సానుకూల సంకేతాలు రావడం సామాజిక న్యాయ పోరాటానికి గొప్ప బలమన్నారు. కొన్ని రోజులుగా కుల గణన పై దేశవ్యాప్తంగా చర్చలు వేడెక్కిన నేపథ్యంలో, కొందరు వర్గాలు దీన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నాయని గుజ్జ సత్యం విమర్శించారు. వాస్తవాలు బయటకు వస్తేనే సమాన అవకాశాలు, వనరుల సమన్యాయం, రాజకీయ భాగస్వామ్యం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను వెలికితీసే దిశగా సుప్రీంకోర్టు తాజా వైఖరి దేశాన్ని మరింత సమానత్వం వైపు నడిపించే అడుగుగా నిలుస్తుందని రాజేందర్ పటేల్ గౌడ్ అభిప్రాయపడ్డారు.



## మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటా

### రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శంకరమ్మ

హైదరాబాద్, మే 21: మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా వారికి తాను అండగా ఉంటానని రాష్ట్ర మహిళా కమిషన్ నూతన సభ్యురాలు శంకరమ్మ తెలిపారు. మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మహిళా కమిషన్ దృష్టికి తీసుకొస్తే వారికి న్యాయం చేస్తామని ఆమె స్పష్టం చేశారు గురువారం ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్( ఏఐవిఎఫ్) ఆధ్వర్యంలో మహిళా కమిషన్ నూతన చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి. నూతన సభ్యురాలు శంకరమ్మ. చిట్యాల శ్వేతలను శాలువా పూల బొకేతో సత్కరించారు ఏఐవిఎఫ్ ఉమెన్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ నాగలక్ష్మి. రాష్ట్ర కార్యదర్శి కే రాధ. రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీ సునీత. జాతీయ కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.వి లక్ష్మీ సేన చారి. జాతీయ సంయుక్త కార్యదర్శి కే సునీల్. జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ విశ్వకర్మ. జాతీయ సలహాదారులు జూలూరు పుండరీ చారి తదితరులు వారిని సత్కరించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ మహిళా కమిషన్ను మరింత బలోపేతం చేస్తామని అన్ని విషయాలలో మహిళలకు అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏఐవిఎఫ్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**ఆధునిక భారత శిల్పి ..**

**టెలికాం, కంప్యూటర్ రంగాల విప్లవ పితామహుడు..**

**నవోదయ విద్యాలయాల స్థాపకుడు రాజీవ్ గాంధీ..**

**ఆయన వేసిన పునాదులపైనే నేటి నవభారతం: నీలం మధు ముదిరాజ్..**

**ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించిన నీలం..**

**వృద్దులకు పండ్ల పంపిణీ..**



పటాన్ చెరు (వాయిస్ టుడే): భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించిన మహోన్నత దార్శనికుడు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న 1984--1989 కాలం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని, ఆయన తీసుకువచ్చిన విప్లవాత్మక చట్టాలు, దూరదృష్టితో కూడిన విధానాలే నేటి నవభారత ప్రగతికి బలమైన పునాదులని స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాలకు చెక్ పెడుతూ 1985లో రాజీవ్ గాంధీ తెచ్చిన 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని, పారదర్శకతను కాపాడిందని తెలిపారు. అలాగే, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు కనీస వయస్సును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించి, కోట్లాది మంది యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

విద్యారంగాన్ని ఆధునికీకరిస్తూ 1986 జాతీయ విద్యా విధానం ద్వారా గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు ఆయన 'నవోదయ విద్యాలయాలు' స్థాపించారని గుర్తుచేశారు. నేడు భారతదేశం ప్రపంచ ఐటీ, టెలికాం రంగాలలో సూపర్ పవర్‌గా ఎదగడానికి, పల్లెల్లో సైతం సాంకేతికత విస్తరించడానికి ఆనాడే రాజీవ్ గాంధీ వేసిన కంప్యూటర్ విప్లవ పునాదులే కారణమన్నారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ, మహిళా రిజర్వేషన్ల ఆలోచనకు ఆయనే శ్రీకారం చుట్టారని, అదే తదనంతర 73, 74 రాజ్యాంగ సవరణలకు మార్గదర్శకమైందని వివరించారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పడమటి గోపాల్ రెడ్డి, సంగన్న గారి గోపాల్, మంజలి దస్తగిరి, అల్లం గారి నరసింహారెడ్డి, సంపత్ రెడ్డి, వెంకటేష్ నాయక్, నారాయణదాసు, మన్నే రాఘవేంద్ర, మణికంఠ, సందీప్ గౌడ్, లక్దారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, ముత్తంగి అశోక్, వెంకటేశ్, మురళి, స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం జరిగే వరకు పోరాటం

### గాంధీనగర్ నల్ల పోచమ్మ వాడ ఇల్లు స్థలాలు కోల్పోయిన బాధితులు




యాదగిరిగుట్ట (వాయిస్ టుడే) : యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని గాంధీ నగర్ నల్ల పోచమ్మ వాడలో నివాస గృహాలు స్థలాలు, భూములు కోల్పోయిన వారికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఇండ్లు స్థలాలు భూములు కోల్పోయిన బాధితుల జేఏసీ సభ్యులు తెలిపారు గురువారం గాంధీనగర్ నల్ల పోచమ్మ వాడలో బాధితులు మీడియాతో మాట్లాడారు. యాదగిరిగుట్ట కొండ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా గాంధీనగర్ గోశాల గేటు నుండి మసీదు వరకు రోడ్డుకు ఎడమవైపున ఉన్న నివాస గృహాలు వ్యాపార సముదాయాలు మడిగలు గత ప్రభుత్వం తమ నుండి తీసుకుందని వారు తెలిపారు ఇందుకు బదులుగా 329 సర్వే నెంబర్లు నెమలి వెంచర్ లో ప్లాట్లు కేటాయించినప్పటికీ కోర్టు కేసుల వల్ల వాటిని తమకు స్వాధీనం చేయలేదని తెలిపారు యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగం అయ్యేందుకు తాము ప్రభుత్వానికి సహకరించి ఇండ్లు ఇంటి స్థలాలు మడిగలు దుకాణాలు ఇచ్చినప్పటికీ తమకు ఇంతవరకు న్యాయం జరగలేదని అన్నారు ఇంటికి ఇల్లు దుకాణానికి దుకాణం కేటాయిస్తామని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ అమలు చేయలేదని ప్రస్తుతం తమ పరిస్థితి రోడ్డున పడి దీనవస్థలో ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తమకు న్యాయం చేయాలని అన్నారు . తమకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందజేయడంతో పాటు ఇంటికి ఇల్లు దుకాణానికి దుకాణం కేటాయించాలని కోరుతున్నామని అన్నారు ఇప్పటికే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులకు అనేక మార్లు వినతి పత్రాలు అందజేసినా తగిన స్పందన లేదని అన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బాధితుల జేఏసీ సభ్యులు రాచకొండ జానకిరామ్, చిత్తార్ల కృష్ణ, శివకోటి వీరస్వామి , కొంగరి లావణ్య , కాదునూరి కౌసల్య మోతే మదర్, పేరపు సిద్ధులు, పబ్బని లక్ష్మి , శివకోటి భాస్కర్, బి లలిత, తోట ఆంజనేయులు, మోతే వెంకటయ్య, గుజ్జ రాజేశ్వర్ , నాగభూషణం, రాచకొండ ప్రేమ సుల్తానా మిట్ట చంద్రమౌళి , నవీన్ , ములుగు పోచమ్మ, పోరుగంటి దశరథ, ఎర్ర పోచయ్య, ఆకారపు ఎల్లయ్య, రామాంజనేయులు మోతే ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క పోరాటాలతో వయోవృద్ధులకు పలు హక్కులు సాధ్యం

### నాచారం టాస్కా సర్కిల్ నూతన కమిటీ ఎన్నిక



నాచారం (వాయిస్ టుడే):తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్క) చేపట్టిన పోరాటాల ఫలితంగానే వయోవృద్ధులు పలు చట్టబద్ధమైన హక్కులు, సంక్షేమ ప్రయోజనాలు సాధించుకోగలిగారని టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహారావు పేర్కొన్నారు. ఇంకా వయోవృద్ధుల సంక్షేమం కోసం సాధించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయని ఆయన అన్నారు. నాచారం ఓల్డ్ విలేజ్ లోని శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం భవనంలో గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాచారం సర్కిల్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు అతిథులు ప్రసంగించారు. జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ పాటల ద్వారా సీనియర్ సిటిజన్లలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమానికి టాస్క జిల్లా అధ్యక్షులు ఎం.వి. రామచంద్రమూర్తి అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎన్. చౌదరి, రాష్ట్ర కార్యదర్శి వెంకయ్య గౌడ్, ఎన్నికల అధికారి రామ్ రెడ్డి, నాచారం టాస్క అధ్యక్షులు ఎం.వి. ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పడాల సాయిబాబా, గౌడెల్లి సావిత్రి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్క నాచారం సర్కిల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి. ఆంజనేయ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పడాల సాయిబాబా, ఉపాధ్యక్షులుగా కొమ్మగాళ్ల వెంకటేష్, చెల్లపురం శ్రీరాములు, జాయింట్ సెక్రటరీగా ఎం.డి. రజాక్, ఖజాంచీగా ఎం. రంగారెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఈసీ సభ్యులుగా టీ. కృష్ణ, కేవీ సుబ్బారావు, పి. నరసింహ గౌడ్, బి. మధుసూదన్ రావు, ఎం. శ్రీహరి చారి ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.



RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# పోచారం పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న మొసలి

**ఆచూకీ కోసం ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ శాఖ అధికారులు**

**ప్రవహిస్తున్న నీరు ఎక్కువగా ఉన్నందున ఆనవాళ్లు దొరకక పోవడంతో వెనుదిరిగిన అధికారులు**

**స్థానిక ప్రజలు ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా వుండాలని సూచన**

**మొసలి వాగు వద్దన కనిపిస్తే ఫారెస్ట్ శాఖ అధికారులకు సమాచారం ఇస్తే వచ్చి పట్టుకెళ్లడం జరుగుతుంది**



పటాన్ చెరు (వాయిస్ టుడే): మిషన్ భగీరథ ఇందుప్రియల్ మాచినపల్లి చౌరస్తా నుండి రామాయంపేట వైపు వచ్చే మెయిన్ కాలువ నుండి అర కిలోమీటర్ దూరంలో ఉన్న కసాన్పల్లి చెరువులోకి నీరు రావడానికి అడ్డుపడుతున్న ఫారెస్ట్ అధికారుల తీరు పట్ల కసంపల్లి గ్రామ ప్రజల తో పాటు పోతాన్పల్లి సర్పంచ్ పరిసర గ్రామాల ప్రజా ప్రతినిధులు నేడు గురువారం రోజు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు కసానిపల్లికి వచ్చిన గౌరవ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకి, మొర వినిపించుకున్నారు ముందుగా ఎంపీ కసానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సభలో చెరువులోకి నీళ్లు రాకపోవడానికి గల కారణాలను సర్పంచ్ తో పాటు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కసాన్పల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజా ప్రతినిధులను వెంట వేసుకొని నీళ్లు రావడానికి ఎక్కడ ఆటంకం ఏర్పడిందో అక్కడికి స్వయంగా ఎంపీ రఘునందన్ రావు గారు వెళ్లి పరిశీలించారు. అక్కడికి ఫారెస్ట్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల, అధికారులను పిలిపించి మాట్లాడారు. కసానిపల్లి గ్రామ సరిహద్దు సిద్దిపేట, మెదక్ జిల్లాలకు అనుకొని ఉండటంతో ఈ రెండు జిల్లాల డిఎఫ్ఓలతో పాటు, ఇరిగేషన్ ఎస్సీ, డీఈ లతో మాట్లాడారు ఇక్కడ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో ప్రజలకు ఏ శాఖల అధికారులతో కలవాలన్న పరిచయాలు లేక ఈ నీళ్లు కసాన్పల్లి చెరువులోకి రాకుండా పోతున్నాయని ఎంపి గ్రహించారు. ఇక్కడ ఉన్న ప్రధాన సమస్య మిషన్ భగీరథ మెయిన్ కాలువ రామయంపేట వైపు వెళుతున్నది. ఈ కాలువ నుండి 500 మీటర్ల వరకు కాలువను మీటర్ నర లోతుతో రెండు మీటర్ల నర వెడల్పుతో ఇరిగేషన్ నిబంధనల ప్రకారం తవ్వి ఫారెస్ట్ ట్రంచ్ కటింగ్ కాలువలోకి కలపాలి. ఈ కాలువ కసానిపల్లి చెరువు వరకు ఉంటుంది కనుక ఈ కాలువను ఫారెస్ట్ చెట్లను తొలగించకుండా నిబంధనల ప్రకారం కాలువను సరి చేయవలసి ఉన్నది ఈ విషయమై ఫారెస్ట్ అధికారులతో ఎంపీ గౌరవ రఘునందన్ రావు మాట్లాడారు. పక్కనే ఉన్న కాలువ ద్వారా ఇందుప్రియల్ తదితర గ్రామాల చెరువులు నిండి పంటలు పుష్కలంగా పండుతున్నాయి. ఈ ఒడ్డుకే అనుకుని ఉన్న కసాన్పల్లి, పోతనపల్లి తో పాటు, మరో మూడు గ్రామాల గొలుసు చెరువులకు నీళ్లు రాకుండా పోతున్నాయి. కావున అధికారులు సమన్వయంతో చర్చించి ఫారెస్ట్ ట్రెంచ్ కటింగ్ కందకం ను వెడల్పు చేస్తూ కసాన్పల్లి చెరువులోకి నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీ ఆదేశాలకు మూడు శాఖల అధికారులు స్పందించారు. వచ్చే సోమవారం ఇట్టి శాఖల అధికారులు మాచినపల్లి కి వచ్చి కాలువ నీళ్లు మళ్లించేందుకు అవసరమయ్యే చర్యలు చేపడతామని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. ఎంపీ తక్షణ చర్యలకు ప్రజలు కూడా ఆనందం వ్యక్తం చేశారు.సోమవారం రోజు మరొకసారి తాను కూడా వస్తానని ఫారెస్ట్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, అధికారులందరూ ఎవరు మిస్ కాకుండా విధిగా రావాలని ఎంపీ ఆదేశించారు. ఫారెస్ట్ కందకం కటింగ్ కాలువను వెడల్పు చేస్తే ఈ నీళ్లు ఫారెస్ట్ లోని జంతువుల కూడా ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ రఘునందన్ రావు ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఫారెస్ట్ అధికారులు ఇదివరకే నీళ్ల కోసం చేసి ఈ కందకం చేసి ఉన్నారు. కావున అవి వర్షం పడినప్పుడే గుంతలలో నీళ్లు కొన్ని రోజులు నిలువ ఉంటాయి. తర్వాత ఎండుకపోతాయి. కావున ఈ కాలువను ఈ ట్రైన్స్ కటింగ్ కందకం ద్వారా వెడల్పు చేస్తూ చెరువులోకి తీసుకెళ్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజల పంట చైన్లు సస్యశ్యామలంగా ఉండడంతో పాటు, జంతువులు, పక్షులకు నీటి ఆధారం దొరుకుతుందని అధికారులు సూచించారు. శాఖల మధ్యన సమన్వయం కారణంగా ఈ ఆలస్యం జరిగినందున వచ్చే పంటల వరకు ప్రధాన కాలువ గుండా వచ్చే నీటిని కసాన్పల్లిలో చెరువులోకి మళ్ళీ ఇస్తామని ఎంపీ గౌరవ రఘునందన్ రావు ప్రజలకు హామీ ఇచ్చారు.ఎంపీ రఘునందన్ రావు వచ్చి వెంటనే సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నందుకు కసాన్పల్లి, చందాయిపేట, పోతనపల్లి, పెద్ద శివనూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## నవీన్ గౌడ్‌ను పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి; మే 21(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు అనారోగ్యంతో నవీన్ గౌడ్ ఇటీవల నడుము నొప్పితో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకోగా, ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నవీన్ గౌడ్ నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్న రాజేశ్వరరావు, వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలపై కుటుంబ సభ్యులతో చర్చించారు. శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందని తెలుసుకుని సంతోషం వ్యక్తం చేసిన ఆయన, "అధైర్యపడాల్సిన అవసరం లేదు.. త్వరలోనే పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటారు" అంటూ నవీన్ గౌడ్‌కు ధైర్యం చెప్పారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇస్తూ, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నవీన్ గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ స్థానిక నాయకులు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు కర్కడాకయ్య, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొని నవీన్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పార్టీ నాయకుల పరామర్శతో నవీన్ గౌడ్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలి

**మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ...**




సికింద్రాబాద్, మే 21 (వాయిస్ టుడే ప్రతినిధి): అర్హులైన వృద్ధులు, ఒంటరి మహిళలు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరం కాలంగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్లు మంజూరు చేయాలని సీతాఫల్మండి మాజీ కార్పొరేటర్ సామల హేమ కోరారు. ఈమెరకు గురువారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పెన్షన్ దరఖాస్తు ఫారాలను అందజేయడానికి వెళ్ళారు. తహశీల్దార్ అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామ పాలన అధికారి ఉపేందర్‌కు దరఖాస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు పెన్షన్లు మంజూరు కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.ఒంటరి మహిళ పెన్షన్ కోసం ఆధార్ కార్డు, భర్త మరణ ధృవపత్రం, కరెంట్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు సమర్పించాలని తెలిపారు. అలాగే వృద్ధాప్య పెన్షన్ కోసం ఆధార్ కార్డు, కరెంట్ బిల్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను మాజీ కార్పొరేటర్ కార్యాలయం లేదా తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఇప్పటికే పెన్షన్ పొందుతున్న వారు ముషీరాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న కంటి స్కానింగ్‌ను తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సికింద్రాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి చాముండేశ్వరిను కలిసి, అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆధునిక భారత నిర్మాణ శిల్పి రాజీవ్ గాంధీకి ఘన నివాళి: మిద్దెల జితేందర్

హైదరాబాద్, మే 21: వాయిస్ టుడే : మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఘనంగా నివాళులర్పించారు. దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగంలోకి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడిగా రాజీవ్ గాంధీ సేవలను ఆయన స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, భారత అభివృద్ధి దిశను మార్చిన నాయకుల్లో రాజీవ్ గాంధీ ఒకరని పేర్కొన్నారు. యువత, సాంకేతికత, విద్య, గ్రామీణాభివృద్ధి, టెలికమ్యూనికేషన్, ప్రజాస్వామ్య బలోపేతం వంటి అనేక రంగాల్లో ఆయన చేపట్టిన సంస్కరణలు దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశాయని అన్నారు. భారతదేశంలో కంప్యూటర్ మరియు సమాచార సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని, కంప్యూటర్లు, ఇంటర్నెట్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత ఇచ్చి దేశాన్ని సాంకేతికంగా ముందుకు నడిపించారని తెలిపారు. సీ-డాట్ (జ-ఞూ) స్థాపన ద్వారా టెలికమ్యూనికేషన్ రంగాన్ని బలోపేతం చేసి, గ్రామీణ ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యాలను విస్తరించారని గుర్తుచేశారు.

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ గ్రామ స్వరాజ్యానికి పునాది వేశారని, గ్రామీణ విద్యుతీకరణ,



మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యా రంగంలో సంస్కరణలు తీసుకువచ్చారని, నవోదయ విద్యాలయాల ద్వారా గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారని పేర్కొన్నారు. మహిళలు, యువత సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించి రాజకీయ వ్యవస్థలో యువశక్తికి ప్రత్యేక స్థానం కల్పించారని తెలిపారు. ఆరోగ్య రంగంలో టీకా కార్యక్రమాలు, ప్రజారోగ్య సేవల విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. పరిశ్రమలు, శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, జాతీయ సమైక్యత, శాంతి ఒప్పందాల సాధనలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్టను పెంచడంతో పాటు ఆధునిక భారత నిర్మాణానికి దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించారని చెప్పారు.

"రాజీవ్ గాంధీ కలలు కన్న ఆధునిక, సాంకేతిక, సమానత్వ భారతదేశ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోంది. యువతకు అవకాశాలు కల్పించడం, గ్రామీణ భారతాన్ని బలోపేతం చేయడం ఆయన చూపిన మార్గం" అని మిద్దెల జితేందర్ అన్నారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాజీవ్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: ఆర్.వి. మహేందర్ కుమార్

హైదరాబాద్, మే 21 (వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమకారుల పోరం అధ్యక్షుడు ఒరగంటి ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, వారికి ప్రభుత్వం ప్రకటించిన హామీల అమలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని సమావేశం స్వాగతించింది. అయితే కమిటీ కేవలం సిఫార్సులకు మాత్రమే పరిమితం కాకుండా ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నాయకులు కోరారు. సమావేశంలో గోషామహల్ నియోజకవర్గ ఉద్యమ నాయకుడు ఆర్.వి. మహేందర్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్ అందిస్తామని ప్రకటించినప్పటికీ, అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా ఆ హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు మూడు నెలలలోపు నివేదిక సమర్పించి, ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుకు చర్యలు చేపట్టేలా కృషి చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని పలు జిల్లాల ఉద్యమ నాయకులు, ఉద్యమకారులు, సంఘ ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## పాలకుర్తి నియోజకవర్గం పరిశీలకునిగా గొరిగే నర్సింహా కురుమ



సికింద్రాబాద్/మేడిపల్లి, మే 21 (వాయిస్ టుడే ప్రతినిధి): టిఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా అన్ని జిల్లాలకు, నియోజక వర్గాలకు ఇన్చార్జిలను, పరిశీలకులను అధ్యక్షులు కల్వకుంట్ల కవిత నియమించడం జరిగింది. అందులో బాగంగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పరిశీలకునిగా దేవరుప్పల మండలం చిన్నమడురు గ్రామానికి చెందిన గొరిగే నర్సింహా కురుమ నియమింపబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బాధ్యతఅప్పగించినందుకు కవిత కి ధన్యవాదాలు తెలుపుతూ మే 20 నుండి జూన్ 20 వరకు జరిగే జెండా పండుగలో గ్రామస్థాయి వరకు పార్టీ జెండా లు ఆవిష్కరించి కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేస్తాంమన్నారు . అదేవిధంగా పార్టీ విధానాలను, పాంచ జన్య నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు.



## టాడి మ్యూజికల్ ఫెస్టివల్ వెంటనే నిలిపివేయాలి

**గీతా వృత్తి జోలికి వస్తే సహించబోము...**

**బాలగౌని బాలరాజ్ గౌడ్...**

సికింద్రాబాద్, మే 21 (వాయిస్ టుడే ప్రతినిధి): టాడి మ్యూజికల్ ఫెస్టివల్ పేరుతో గీతా వృత్తిపై కుట్రలు జరుగుతున్నాయని తెలంగాణ గౌడ్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే టాడి మ్యూజికల్ ఫెస్టివల్ను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి ఆధ్వర్యంలో సమన్వయ కమిటి కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ... కల్లుగీత వృత్తిపై కార్పొరేట్ శక్తులు కన్ను వేశాయని గీతా వృత్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గీతా వృత్తి పైన తరతరాలుగా కుట్రలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కబాడ్గర్ వృత్తిని కబ్జా చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. కొంతమంది ముఖ్యమంత్రిని పక్కదొవ పట్టిస్తున్నారని అన్నారు. గౌడ కులానికి సంబంధించిన మంత్రులు, ఎంపిలు ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులు స్పందించి గౌడ వృత్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ... అనేక సంవత్సరాలుగా వృత్తిపరమైన దాడులు జరుగుతున్నాయని అన్నారు. గౌడ కుల వృత్తిని ద్వంసం చేయాలని చూస్తే సహించేది లేదని అన్నారు. తెలంగాణ వచ్చి పన్నేండేళ్లు దాటిన సమాజిక తెలంగాణ రాలేదన్నారు. గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ... మా కుల వృత్తిలో వేలు పెడితే తరమికొడతామన్నారు. టాడి మ్యూజికల్ ఫెస్టివల్ను అడ్డుకుంటామని హెచ్చరించారు. గీతా వృత్తిదారులకు దక్కాల్సిన ప్రయోజనం దక్కడం లేదన్నారు. జై గౌడ అధ్యక్షులు వట్టికూటి రామరావు గౌడ్ మాట్లాడుతూ... గౌడ అస్థిత్వానికి ప్రమాదం వస్తే పార్టీలకతీతంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకమిటి నాయకులు ఎస్. దుర్గయ్య గౌడ్, గడ్డమీది విజయకుమార్ గౌడ్, ముద్దగోని రాంమోహన్ గౌడ్, బైరు శేఖర్, ఆనంద్ గౌడ్, జంగంరావు గౌడ్, సత్యం గౌడ్, రేవతి గౌడ్, దేశగాని సాంబశివగౌడ్, ఐలన్ గౌడ్, బొమ్మగాని నాగభూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ రంగానికి వెన్నెముక సెంట్రింగ్ కార్మికులే ...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 21(వాయిస్ టుడే)బీ గ్రేటర్ హైదరాబాద్ భవన నిర్మాణ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు మరియు కార్మికులు సమస్యల పరిష్కారానికి చేస్తున్న నిరసనకు మద్దతుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం కూకట్ పల్లి ఏవీబీపురంలో సెంట్రింగ్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరై వారికి మద్దతు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తారని.. అటువంటిది వారికి ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం అండగా ఉండాల్సిన బాధ్యత ఉందని ..వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తు చేశారు. ప్రధానంగా ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే నిరుపేదలైన వారి కుటుంబాలు రోడ్ న పడుతున్నాయని ..దీనికి బీమా సౌకర్యం కల్పించి భరోసా ఇవ్వాలని, అలాగే ఏదైనా అక్రమ నిర్మాణ భవనాలు సమస్య వచ్చినప్పుడు వీరి యొక్క సామాగ్రిని అధికారులు ధ్వంసం చేయడం ..అలాగే వారి సామాగ్రికి భద్రత లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అని ...దీనికి భరోసా కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.. అలాగే కార్మిక శాఖ నుండి గుర్తింపు కార్డు మరియు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు గుర్తింపు కార్డు లేకపోయినా పోలీస్ ఎఫ్ఐఆర్ ను ప్రామాణికంగా తీసుకుని తగిన న్యాయం జరిగేటట్లు చూడాలని తెలిపారు.. ఈ సమస్యలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని.. బిఆర్ఎస్ పార్టీ తరఫున సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటామని పిలుపునిచ్చారు.



## స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: బండి రమేష్

కూకట్‌పల్లి న్యూస్: మే 21(వాయిస్ టుడే) దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేపీహెచ్‌బీ కాలనీ మలేషియా టౌన్‌షిప్ సర్కిల్‌తో పాటు బాలనగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యంగా ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని, ఆయన చేపట్టిన సంస్కరణల ఫలితంగానే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ పాలన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన, పార్టీ విజయానికి కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నవభారత నిర్మాణానికి సాంకేతికతే పునాది..

### రాజీవ్ గాంధీ విజన్‌ను గుర్తుచేసిన డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి : మే 21(వాయిస్ టుడే): కేపీహెచ్‌బీ కాలనీ రాజీవ్ సర్కిల్‌లో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించారు. గ్రామీణాభివృద్ధి, ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల్లో రాజీవ్ గాంధీ చేసిన సంస్కరణలు దేశ ప్రగతికి పునాది అయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్లు గోపిశెట్టి రాఘవేందర్, గంధం రాజు, డివిజన్ ల అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఫణింద్ర, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు రజిత, మారుతీ, పొడుగు అప్పారావు, కనకయ్య, నితీశ్ గౌడ్, వనజ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అధిక లోడ్‌తో లారీ నుంచి రోడ్డుపాలైన వరి ధాన్యం బస్తాలు

### రైతుల ఆవేదన అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: నిర్మల్--మంచిర్యాల్ ప్రధాన రహదారిపై గురువారం రైతులకు చెందిన వరి ధాన్యం బస్తాలు రోడ్డుపాలయ్యాయి. దస్తూరాబాద్ మండలం మున్యాల తండాకు చెందిన వరి ధాన్యాన్ని లారీలో అధిక లోడ్‌తో తరలిస్తుండగా, కడెం మండల పరిధిలోని ప్రధాన రహదారిపై బస్తాలు ఒక్కసారిగా కిందపడిపోయాయి. దీంతో రహదారిపై ధాన్యం చెల్లాచెదురుగా పడిపోగా, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న మున్యాల తండా గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని, మండుటెండలో తీవ్ర ఇబ్బందులు పడుతూ బస్తాలను సర్దుబాటు చేసి మళ్లీ లారీలో ఎక్కించే పనిలో నిమగ్నమయ్యారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ ఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ, ఐకేపీ (ఐ కె పి) మరియు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించలేదని ఆరోపించారు. రైతుల శ్రమతో పండించిన ధాన్యం రోడ్డుపాలవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధిక లోడ్‌తో ధాన్యం రవాణా చేయడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు పేర్కొంటూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ధాన్యం అన్ లోడింగ్ కోసం హమాలీల సంఖ్య పెంచాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే ప్రతినిధి) : ధాన్యం అన్ లోడింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్యంగా ఇప్పటికే లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు అపరెల్ పార్క్ కు తరలించిన వాహనాలు అన్ లోడ్ చేయడం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్ని వాహనాలు మిల్లుల వద్ద ఉన్నాయో సంబంధిత అధికారులను ఆరా తీశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాలు పడితే కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: నిర్మల్ జిల్లా సోన్ మండలం కేంద్రంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పి ఎ సి స్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి సూచించారు. ఆయన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ గాండ్ల లింగన్న ఉప సర్పంచ్ రాజేశ్వర ఇందిరమ్మ కమిటీ సభ్యులు అజార్ వార్డు సభ్యులు శ్రీనివాస్ వర్మ భువనగిరి దేవేందర్ నవ కాంత్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని ఆయన తెలిపారు.

## శ్రీహరిరావు క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి (మే 21) సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో వారి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సాంకేతిక రంగ అభివృద్ధికి, యువతకు అవకాశాల కల్పనకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ఆధునికీకరణలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల్ దేవరకోట ఆలయ చైర్మన్ అమెడ శ్రీనివాస్,జిల్లా డిసిసి కమిటీ సభ్యులు, గాజుల రవికుమార్, జిషణ్ అలీ , దేవర కోట ఆలయ మాజీ చైర్మన్ కొండ శ్రీనివాస్, అయ్యనగారి పోషెట్టి ,అర్షద్, గడ్డం నర్సన్న , మూడరపు గంగాధర్, ఖలీల్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రమేష్, అరవింద్ కుమార్ పుధారి, శివ పుధారి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## డిర్‌డిఎఐకెపివిఓఎలు నిరవధిక సమ్మెకు సిద్ధం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: నిర్మల్ జిల్లా మహిళ సంఘాలను బలోపేతం చేస్తూ 25 ఏళ్లుగా సేవలందిస్తున్న డి డి ర్ డి ఎ ఐ కె పి వి ఓ ఎ లు తమ డిమాండ్ల సాధన కోసం నీరవాదిక సమ్మెకు దిగారు. సెరసు ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతనం 20000 కు పెంచాలని ఉద్యోగ భద్రత పదోన్నతులు బీమా సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు 18వ తేదీ ఉండి బ్యాంకు లోన్లు శ్రీనిధి రికవరీ ఆన్లైన్ పనులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 2026 మే 22 నుండి సమ్మె చేస్తున్నట్లు బాసర మండలం వివో ఏ కమిటీ అధ్యక్షుడు కొత్తపెల్లి సాయి పవన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ పవన్ చంద్రకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో డి ర్ డి ఎ ఐకెపి వివో ఏ లు పాల్గొన్నారు.



## ఐటిఐ కళాశాలలో రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: నిర్మల్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఐటిఐ కళాశాలలో గురువారం భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఎం బండి రాజేశ్వర్ పూలమాలవేసి నివాళు లర్పించారు. భారతదేశంలో టెక్నాలజీని ప్రవేశపెట్టి యువత భవిష్యత్తును ఉన్నత స్థానాలకు చేర్చి ప్రపంచ దేశాల్లో భారత దేశ ఉనికిని జాతీయ విధంగా వారిని ప్రోత్సహించిన వ్రత రాజీవ్ గాంధీకి దక్కిందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కడ్తాల్‌లో ఘనంగా ఏరువాక కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: నిర్మల్ జిల్లా సోన్ మండల్ కడ్తాల్ గ్రామంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏరువాక కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రైతులకు అండగా ఉండడానికి మన ఊరు మన పంట ఏరువాక కార్యక్రమం చేపట్టిందని ఆర్డిఓ పిడి విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ గుర్రం రాము అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి ఏ పి ఓ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి సుమయ తస్విన్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## వరి కొనుగోళ్ల ఆలస్యంపై మాజీ మంత్రి ఆల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆగ్రహం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని కౌట్లబి గ్రామంలో ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి ఆల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లే వడ్ల కొనుగోలు ఆలస్యం అవుతున్నాయ ని ఆయన మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు తొలగించేందుకు రాబోయే పది రోజుల్లోగా వరి కొనుగోలు ప్రక్రియ ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అధికారులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

## కరపత్రాల విడుదల



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే21: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా మూడవ మహాసభలు నిర్మల్ పట్టణంలో మే 29 తేదీ నాడు నిర్వహించబోతున్నాం. ఈ మహాసభలు జయప్రదానికి ఆర్థిక హార్థిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సందర్భంగా నర్సాపూర్ మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లిడాకూర్ తిరుపతిలి జిల్లా ప్రధాన కార్యదర్శి లిదుర్గం నూతన్ కుమార్లి నాయకులు లిచింతకుంట శంకర్లి లు పాల్గొన్నారు వ్యవసాయ కార్మిక సంఘం 1935లో నెల్లూరు జిల్లాలోని అలాగానిపాడులో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చే ప్రారంభించబడింది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రంలో దేశంలో అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించింది తెలంగాణలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి నాలుగువేల మంది అమరులై 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేయబడి పేదలను అనగారిని కులాలను వెట్టి చాకిరి నుండి విముక్తి చేసింది. కూలి పెంచాలి,భూమి పంచాలి. అనే నినాదంతో దేశంలో భూ పోరాటాలను నిర్వహించింది .నిర్మల్ జిల్లాలో ఇండ్ల స్థలాల కోసం, సాగు భూముల కోసం, వ్యవసాయ కూలీల కూలీరేట్లు పెంచాలని అనేక పోరాటాల నిర్వహించింది. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజలు, శ్రేయోభిలాషులు మిత్రులు సహాయ సహకారాలు అందించి ఈ మహాసభల జయప్రదాయానికి తోడ్పడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.

# జొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఝరాసంగం సొసైటీ చైర్మన్ మహమ్మద్ గౌసోద్దీన్



ఝరాసంగం (వాయిస్ టుడే) మే 21: మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఝరాసంగం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్ మహమ్మద్ గౌసోద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ గౌసోద్దీన్ మాట్లాడుతూ, రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అయిన రూ.3,699 అందిస్తామని తెలిపారు. మార్కెట్‌లో జొన్నలకు తక్కువ ధరలు లభిస్తున్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా, దళారుల చేతుల్లో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలనే దృష్టిలో పెట్టుకొని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఝరాసంగం సొసైటీ వైస్ చైర్మన్ పి.సంజీవ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కృష్ణ, సుబాష్, కంబాలపల్లి మారుతీరావు పాటిల్, చిల్లేపల్లి సర్పంచ్ మల్లారెడ్డి, కేతకి టెంపుల్ డైరెక్టర్ జి.మల్లికార్జున పాటిల్, మల్లన్న, వ్యవసాయ శాఖ ఏఈఓ సుకుమార్, సొసైటీ కార్యదర్శి షేక్ నిస్సార్ అహ్మద్, టి.రాజేందర్ సింగ్, రాంరెడ్డి, బషీరెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రవీణ్ కుమార్, సొసైటీ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించనున్న ఫోటో కాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను అందర్నీ ఆహ్వానించాలని సరిపడిన మీటింగ్ ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు తాగునీరు అందిస్తూ 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వివరిస్తూనే రాబోయే రోజుల్లో చేయబోయే పనులను గురించి వివరాలను తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పదవి కలెక్టర్ వెంకటేశ్వర్లు కిషోర్ కుమార్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్‌లను సన్మానించిన తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకేటపోశెట్టి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 21: హైదరాబాద్‌లోని బుద్ధభవంలో రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ లుగా చాకలి ఐలమ్మ మునిమనమరాలు చిట్యాల శ్వేత సంపత్, మరియు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత చారి మాతృమూర్తి శంకరమ్మ ను సన్మానిస్తున్న తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పో శెట్టి . ఇ సందర్భంగా సుంకేట పో శెట్టి,మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అమర వీరుల కుటుంబాలకుగుర్తించి, వారిని మహిళా కమిషన్ మెంబర్ లుగా నియమించినందుకు, రాష్ట్ర ప్రభుత్వ నికి కృతజ్ఞత ను తెలియ చేశారు. అదె విధంగా రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ లుగా నియమించ బడిన సభ్యులు రాష్ట్రంలో మహిళా ల వివక్షత తొ పాటు, ఆత్మ గౌరవాన్ని, వారిహక్కుల కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు. వీరితో ఇ కార్య క్రమంలో, శంకర్, రాములు, రాజేందర్, నరసయా, తది తరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యా!

రాయికల్ (వాయిస్ టుడే) : రాయికల్ పట్టణం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల తల్లుల సమావేశాన్ని పురపాలక సంఘం వైస్ చైర్మన్ తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఆరు నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన చేస్తూ పిల్లల బరువులు పొడవులు చూసినారు సిడిపిఓ సుభద్ర మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో కి పిల్లలను పంపాలని ప్రీస్కూల్ విద్య పిల్లల భవిష్యత్తుతో పునాదిలా ఉంటుందని వారి మానసిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని మరియు పిల్లల మేధో వికాసం మెరుగుపడడానికి అంగన్వాడీ ప్రీస్కూల్ విద్య చాలా వరకు పిల్లలను మంచి మార్గంలో నడవడానికి ఇంతగానో తోడ్పడుతుందని ప్రైవేట్ స్కూల్ కు ధీటుగా అంగన్వాడి బోధన ఉంటుందని నర్సరీ ఎల్ కేజీ ,యూకేజీ డ్రాయింగ్ పిల్లలకి నేర్పబడుతుందని గవర్నమెంట్ విద్యాబోధన టీచర్లు ట్రైనింగ్ లతో నేర్చుకుని పిల్లలకి విద్యను అందిస్తారు కాబట్టి ప్రైవేట్ స్కూల్లో విద్యా కన్నా గవర్నమెంట్ స్కూలు విద్యా చాలా పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపినారు మరియు ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఇంట్లో ఓ ఆర్ ఎస్ తప్పనిసరి వాడాలని ఉదయం 10:00 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు పిల్లలు కానీ పెద్దలు కానీ బయటకు రావద్దని ఒకవేళ తప్పనిసరి రావాలని వచ్చినప్పుడు బయటకు వెళ్లిన సమయంలో కచ్చితంగా గొడుగును ఉపయోగించాలని నార్మల్ వాటర్ కన్నా ఓఆర్ఎస్ వాటర్ ని ఎక్కువ శాతం వాడాలని తెలియపరచినారు అనంతరం అంగన్వాడి కేంద్రాలు రాయికల్ మినీ, 01,VIII, తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమతా పద్మావతి అంగన్వాడి టీచర్లు ఆర్ సుమలత ఎస్ రాజేశ్వరి ఎం పద్మ మరియు ఆయమ్మలు రాజేశ్వరి సుభద్ర తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



నర్సాపూర్ (వాయిస్ టుడే): నియోజకవర్గంలోని హత్నూర మండలంలోని దౌల్తాబాద్ రాజీవ్ గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు. ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆధునిక భారతావనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోహత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ వెంకటేశం మైనార్టీ విభాగం కార్యదర్శి ఎంఏ అకీం హత్నూర మండల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మణిదీప్ మాజీ మండల అధ్యక్షుడు కిష్టయ్య దుర్గారెడ్డి గుండ్ల మాచనూర్ సర్పంచ్ శ్రీహరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం నరసింహారెడ్డి దుర్గం గౌడ్ మారుతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

మిర్యాలగూడ మే 21 (వాయిస్ టుడే): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వర్ధంతిని మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమరి కృష్ణయ్య, గాయం ఉపేందర్ రెడ్డి, నూకుల వేణుగోపాల్ రెడ్డి కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

రాయికల్ (వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు. ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆధునిక భారతావనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,సర్పంచులు ప్రసాద్,భారతపు రాజేష్,పరాచ శంకర్,అంజి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,నాయకులు కోల శ్రీనివాస్,బాపురపు నర్సయ్య,తంగేళ్ల రమేష్,గన్నే రాజరెడ్డి,తలారి రాజేష్,కడకుంట్ల లక్ష్మీనారాయణ,శివ,రమేష్, బోదాసు జలపతి, కైరం స్వామి,చంద్ర తేజ, కృష్ణయ్య,నిగ భూమేష్,మధు,భూమయ్య, రెబ్బాస్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సాపూర్ (వాయిస్‌టుడే): నియోజకవర్గంలో హత్నూరమండల పరిధిలోని తురకలఖానాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996.97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా జరుపుకున్నారు సమావేశం ఏర్పాటు చేసుకొని ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కొన్ని సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనాడు చదువు చెప్పిన గురులు క్రమశిక్షణ తో నేడు వివిధ స్థాయిలో స్థిరపడి చిన్ననాటి చిలిపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు అనంతరం సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో మాచునూరి అంజనేయులు కుమ్మరి కృష్ణ మల్కాపూర్ బిక్షపతి మల్కాపూర్ విష్ణు సాధువుల నగర్ నిర్మల విరమణ, నాగేశ్వరావు, మాణికం, కృష్ణ, బాబు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడ విజేతలకు బహుమతులు అందజేత

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహించిన రాయికల్ మండల స్థాయి క్రీడల పోటీలలో బాలబాలికలకు వాలీబాల్ ,చెస్ ,కోకో ,షాట్ పుట్ తదితర క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలు ,మనీష్అఖిలేష్, రమేష్ ఉదయ్, చైత్ర, శాన్వి, శశి ప్రియ అర్చన లకు రాయికల్ పురపాలక సంఘం కటుకం రవిందర్ చేతుల మీదిగా బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ రాకేష్ నాయక్, ఎస్.జి. ఎఫ్. మండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్.,సీనియర్ ఉపాద్యాయులు పొన్నం రమేష్, పి డి లు రాజగోపాల్,గంగాధర్, రమేష్, రాజేందర్ లుపాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమం

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-21 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని స్థానిక వైశ్య భవన్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పద్నాలుగు నుండి పద్దెనిమిది సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికల కోసం ప్రత్యేక ఆరోగ్య అవగాహన వైద్య పరీక్షల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మెప్మా సిబ్బంది వైద్య సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించగా, బాలికలకు స్క్రీనింగ్ టెస్టులు, బ్లడ్ టెస్టులు, రక్తహీనత అనీమియా పై అవగాహన, అలాగే షుగర్, బీపీ, హైట్, వెయిట్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా, మహిళల ఆరోగ్య రక్షణలో ఎంతో ముఖ్యమైన హెచ్ పీవీ వ్యాక్సిన్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కిషోర బాలికలు తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆరోగ్యకర జీవనశైలి, రక్తహీనత నివారణ చర్యలపై వైద్యులు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాలికల ఆరోగ్య



పరిరక్షణ సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ సింధూజ బాలికలకు ఆరోగ్య సూచనలు అందించగా, కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, కౌన్సిలర్లు, గాజుల రాజమల్లు, వర ప్రదీప్, చింతల రాజు, టికే ప్రభాకర్, అమీరిశెట్టి శ్రావణి రాకేష్,సిద్ధ తిరుపతి వేగోళం పద్మ, అబ్బయ్య గౌడ్ గాదాసు మంజుల రవీందర్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సి ఓ, లు ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శిక్షణ వినియోగించుకొని.. ఆర్థికంగా ఎదగాలి

**ఆర్ సెటీ శిక్షణ కోర్సులతో యువతకు మేలు.**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సెటీ శిక్షణా కేంద్రం ప్రారంభం.**

సిరిసిల్ల, మే 21 (వాయిస్ టుడే): ఉచిత శిక్షణను యువతీ యువకులు వినియోగించు కోవాలని, ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ శిక్షణా కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. శిక్షణ ఇచ్చే, ట్రైనింగ్, వసతి గదులను ప్రారంభించి.. పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ కింద శిక్షణ పొంది పలువురు అభ్యర్థులు సిద్ధం చేసిన వస్త్రాలను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలు శిక్షణ పొందుతున్నారో ఆరా తీశారు. మగ్గం వర్క్ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన లిప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఆర్ సెటీ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మన జిల్లాలో కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఇక్కడ అందించే ఉచిత వసతి, భోజనం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో భాగంగా అందించే ప్రతి మెలకువను ఎంతో శ్రద్ధ, ఆసక్తితో నేర్చుకొని.. స్వయం ఉపాధిలో ఆ అంశాలు వినియోగించాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ.. ఆర్థిక స్వాతంత్రం సాధించాలని ఆకాంక్షించారు. మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. మార్కెట్, పరిశ్రమల అవసరాలు, అభ్యర్థుల డిమాండ్ కు అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించాలని, ఏడాది అంతా శిక్షణ అందించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, శిక్షణ కేంద్రం బాధ్యులు, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబానికి 30,00,000/- ఇన్సూరెన్స్ చెక్ అందజేత

సిరిసిల్ల, మే 21(వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం లోని డిసిర్బీ లో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదం లో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య యాక్సిస్ బ్యాంక్ లో సాలరీ అకౌంట్ ఉన్నందున యాక్సిడెంటల్ డెత్ కింద మంజూరు కాబడిన 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగా దేవయ్య కుటుంబ సభ్యులకు గురువారం రోజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని, దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డులు తమ విధులను నిర్వర్తించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లో నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఉచిత తరగతులు



రామడుగు,మే 21(వాయిస్ టుడే): డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ మరియు ఎఐ ఆధారిత నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలుగు ఏఐ క్యాంప్ ఫౌండర్ అశోక్ గజ్జెల తెలిపారు.ఈ నేపథ్యంలో యువత,విద్యార్థులు,ఉద్యోగార్థులు మరియు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత ఎక్సెల్ బేసిక్ క్యాంప్ 2026ను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఎక్సెల్ ప్రొడక్టివ్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ మరియు స్మార్ట్ టెక్నిక్ స్కిల్ ను సులభమైన పద్ధతిలో నేర్పించనున్నట్లు తెలిపారు.పూర్తిగా బిగినర్ ఫ్రెండ్లీ విధానంలో ఈ శిక్షణ అందించబడుతుందని చెప్పారు. తేదీలు: 25.05.2026 నుండి 29.05.2026 వరకు సమయం: రాత్రి 8 నుండి 9 వరకు ఆన్లైన్ లేదా స్పెషల్ సెషన్స్ ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా పాల్గొనేవారికి డిజిటల్ స్కిల్ పై అవగాహన పెరిగి,భవిష్యత్తులో ఉద్యోగ మరియు వ్యాపార అవకాశాల్లో ఉపయోగపడే ప్రాక్టికల్ నాలెడ్జ్ లభిస్తుందని అశోక్ గజ్జెల తెలిపారు.ట్రైనింగ్ లో పాల్గొనదలచిన వారు వాట్సాప్ గ్రూప్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు ౦91 99892 37381 సంప్రదించాలన్నారు.

## కవ్వంపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన సీఈవో దేవానందం



మానకొండూర్, మే 21(వాయిస్ టుడే): సెస్ సైంటిఫిక్ సొల్యూషన్స్ కంపెనీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) దేవదానం, హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ (మనూ)అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆంజనేయులు ఆడెపు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆరెపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో ఆయన గాంధీభవన్ లో డాక్టర్ కవ్వంపల్లిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తడగొండలో ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

**అనంతరం కూలీలకు మజ్జిగ, పండ్ల పంపిణీ**

**రాజీవ్ గాంధీ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం: మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్**



బోయినపల్లి ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ ని స్మరిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

**రాజీవ్ గాంధీ కీర్తి అజరామరం**

ఈ సందర్భంగా సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచ దేశాల సరసన నిలబెట్టిన ఘనత రాజీవ్ గాంధీ కే దక్కుతుందని ఆయన కీర్తిని కొనియాడారు. దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, త్యాగాలు వెలకట్టలేనివని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థ వల్లే నేడు గ్రామాల్లో అధికారం సామాన్యులకు చేరువైందని గుర్తు చేశారు.

**మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా మండుటెండలో పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు నాయకులు వెళ్లారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఈ చిన్న సహాయం కూలీలకు ఎంతో ఊరటనిచ్చింది. సామాన్యుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని సువీన్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ావీజ చైర్మెన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , వైస్ చైర్మెన్ వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, సర్పంచులు నల్ల మోహన్, జంగం అంజయ్య, డైరెక్టర్ బొంగోని వెంకటేష్, అద్దంకి రమేష్, శేఖర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు గుడి శ్రీనివాస్ రెడ్డి, ఎండి హుస్సేన్, మండల శ్రీను, ముచ్చ శేఖర్ రెడ్డి, బాబు, అనుపట్ల తిరుపతి రెడ్డి, జాగిరి శోభన్, జంగ సత్యం, నాగుల వంశీ,చేపూరి వెంకటేష్,దయ్యాల రాజశేఖర్, కొలుపుల ప్రవీణ్, మందల వరుణ్, మందల వంశీ, జాగిరి వెంకటేష్, కేశవ రెడ్డి, మండల నరేష్, దూస రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డివిజన్లో పెన్షన్ అప్ గ్రేడ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కార్పొరేటర్ ఏన్నం లక్ష్మీ ప్రకాష్**

కరీంనగర్,మే 21(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ 49 డివిజన్ ప్రజలకు సంబదించిన పెన్షన్స్ అప్గ్రేడ్ కార్యక్రమాన్ని స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఏన్నం లక్ష్మీ ప్రకాష్ మాట్లాడుతూ పెన్షన్ అప్గ్రేడ్ కార్యక్రమం జూన్ 15 వరకు కొనసాగుతుందని,డివిజన్ లో పెన్షన్ తీసుకుంటున్నారో వారందరూ తప్పకుండా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకుని వార్డ్ ఆఫీసర్ ,సంబధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి12:00 వరకు పెన్షన్ అప్గ్రేడ్ చేయించుకోవచ్చుని తెలిపారు.పెన్షన్ అప్ గ్రేడ్ టీం కార్పొరేటర్ కార్యాలయం,సనాతన దర్మం సేవా సమితి లో అందుబాటులో ఉంటారని తెలిపారు.దాదాపుగా 100 మంది వరకు పెన్షన్ లను వార్డు ఆఫీసర్ మండే శిరీష అప్డేట్ చేశారు.ఈ కార్యక్రమంలో లంబు సుధాకర్ రెడ్డి, గాధగోని రమేష్,ఉమారాణి,విజయ, లక్ష్మి పాల్గొన్నారు

## 24వ డివిజన్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, మే 21(వాయిస్ టుడే): నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన “ఫిట్ ఇండియా” నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరంలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు చేపడుతున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.నగరంలోని 24వ డివిజన్‌లో మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధుల ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించేందుకు ఇలాంటి సౌకర్యాలను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం వేళల్లో వాకింగ్‌కు వచ్చే ప్రజలు, మహిళలు, యువత ఈ ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఓపెన్ జిమ్‌ల ద్వారా ప్రజలు ఉచితంగా వ్యాయామ సదుపాయాలను వినియోగించుకోవచ్చని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని పార్కులు,వాకింగ్ ట్రాక్‌లు,ఓపెన్ జిమ్‌లు అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు,కార్పొరేటర్లు ఒంటెల సత్యనారాయణ రెడ్డి,బండ రమణారెడ్డి, పాలకవర్గ సభ్యులు,వాకర్స్,డివిజన్ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## పిట్లంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో మే 21 (వాయిస్ టుడే): పిట్లం మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పిట్లం గ్రామ సర్పంచ్, కుమ్మరి చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, బుడాల నవీన్ కుమార్, సహకార సంఘం అధ్యక్షుడు శపతం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## జొన్నల కొనుగోలు కేంద్రం వద్ద రైతుల బైఠాయింపు


ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో మే 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : పిట్లం మండలంలోని రాంపూర్ జొన్నల కొనుగోలు కేంద్రం వద్ద రైతులు గురువారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జొన్నల కొనుగోలు ప్రక్రియను ఎలాంటి బేషరతులు లేకుండా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ఎకరానికి 10 క్వింటాళ్ల పరిమితిని రద్దు చేసి, 20 క్వింటాళ్ల కొనుగోలు జీవోను అమలు చేయాలని రైతులు కోరారు. దిగుబడి ఎక్కువగా వచ్చినప్పటికీ పరిమితి కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే పూర్తి స్థాయిలో జొన్నలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి నాయకులు రవీందర్ నాయక్ రైతులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

కరీంనగర్, మే 21(వాయిస్ టుడే): దేశానికి కంప్యూటర్,టెలికాం,ఐటీ విప్లవాన్ని పరిచయం చేసిన దార్శనికుడు,పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన యువనేత,మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ అర్బన్ డీసీసీ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు భారతదేశాన్ని ఊహించి,దానికి పునాదులు వేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ.18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి,దేశ భవిష్యత్తును యువత చేతుల్లో పెట్టారు.పంచాయతీరాజ్ చట్టం ద్వారా మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి గ్రామస్వరాజ్యానికి బాటలు వేశారు. దేశంలో ఐటీ, టెలికాం రంగాలకు ఆయనే ఆద్యుడు.ఈ రోజు మనం చేతిలో పట్టుకున్న మొబైల్, ఇంట్లో ఉన్న కంప్యూటర్ రాజీవ్ గారి దూరదృష్టికి నిదర్శనం” అని కొనియాడారు.శాంతి, సమైక్యత, అభివృద్ధి కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరజీవి రాజీవ్ గాంధీ ఆయన ఆశయాల సాధన కోసం,రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.నేటి యువత రాజీవ్ ఆలోచనలను, త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు.అనంతరం నాయకులు,కార్యకర్తలు 2 నిమిషాలు మౌనం పాటించి రాజీవ్ గాంధీ శ్రద్ధాంజలి ఘటించారు. వృద్ధుల, వికలాంగుల హాస్టల్‌లోలి పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు.రాజీవ్ నగర్‌లో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, అనంతరం చిన్న పిల్లలకు పండ్లు,బిస్కెట్లు, స్వీట్లు,పేదలకు పంపిణీ చేశారు.రాజీవ్ చౌక్‌లోచల్ల ప్యాకెట్ల పంపిణీ చేశారు. వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాకా,మౌలానా అబ్దుల్ కలాం చౌరస్తాలో చల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేకర్,ఆర్టిపిఎస్ చైర్మన్ మడుపు మోహన్, కార్పొరేటర్లు వరాల నర్సింగ్, జగన్ రెడ్డి,గంట శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్లు గుంట కళ్యాణి,చడగుండ సరళ, ప్రసాద్, మాచర్ల ప్రసాద్,మర్కరాజు కంకణాల అనిల్,ఇమ్రాన్ ఘని, పెంట శేఖర్,శ్రీనివాస్ పహాడ్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ హైమద్,కపిల్, మాధవ్,పాషా,వసీం,అరుణ్, అశోక్, డివిజన్, మండల అధ్యక్షులు రామ్‌రెడ్డి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా సువర్ణప్రాశనం యజ్ఞం



కరీంనగర్, మే 21(వాయిస్ టుడే): స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో వైశాఖ పుష్యమి నక్షత్రం సందర్భంగా సువర్ణప్రాశనం మరియు యజ్ఞం ఘనంగా నిర్వహించారు .పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి,డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు.పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి మాట్లాడుతూ సువర్ణప్రాశనం 6 నెలలు ఉన్న చిన్నారుల నుండి 14 సంవత్సరాలు ఉన్న పిల్లలు వరకు తీసుకోవచ్చును. ఈ సువర్ణప్రాశనం తీసుకోవడం వలన మేధస్సు, జ్ఞాపకశక్తిని పెంచుతుంది. బుద్ధి మాంద్యమును తగ్గిస్తుంది. శారీరక బలం మరియు సత్తువను పెంచుతుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది.తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్లు నుంచి రక్షిస్తుంది.చురుకుదనం,బలం పెరగడానికి సహకరిస్తుంది. జీర్ణక్రియను, ఆకలిని పెంచుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ,గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు,అప్పిడి వకుళ దేవి,డాక్టర్ చక్రవర్తుల రమణ చారి,ఎలగందుల సత్యనారాయణ,మేచినేని దేవేందర్ రావు,రాపర్తి శ్రీనివాస్,తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ పోలు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**